
## అడల్ట్స్ ఓన్లీ కథ A



ఒంటరిగా రైల్వేస్టేషన్‌లో నించున్న పద్మ నిట్టూర్చింది. రైల్వేస్టేషన్ అంతా ప్రయాణీకులతో వారికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన ఆత్మీయులతో సందడిగా ఉంది. గుంపులు, గుంపులుగా అంతా ప్లాట్‌ఫాం పొడుగునా నిలబడి మాట్లాడుకుంటున్నారు. ఒక్క తను మాత్రమే, ఒంటరిగా ఉంది. తన జీవితం మొత్తం ఇలా ఒంటరి ప్రయాణమే రాసి ఉందేమో! కొందరి జీవితాలు ఇంతేనేమో..దేనికీ నోచుకోక, చిగురించని మోడులా...



# పడమటి సంధ్యారాగం

## క్యాతం సృజన

ఆలోచనల మధ్య రైలు కూత వినబడటంతో ఈ లోకంలోకొచ్చి, ఆ రైలు తను ఎక్కాల్సినదే కావటంతో క్రింద పెట్టిన లగేజ్ బ్యాగ్ అందుకుని, కాస్త ముందుకు నడిచింది. ఆమెకా క్షణాన తెలియదు, ఈ రైలు ప్రయాణం, తన జీవితాన్ని మార్చి వేస్తుందని.

రైలు ఆగగానే రిజర్వేషన్ బోగీలో తన బెర్త్ నెంబర్ చూసుకుని, లగేజ్ పైన సర్ది కూచుంది. కిటికీ ప్రక్క సీట్ కావడంతో బయటకు దృష్టి సారించింది. రైలు కూత పెట్టి కదులుతుంటే, ఆత్మీయులను ఎక్కించడానికి వచ్చిన వారంతా జాగ్రత్తలు చెబుతూ, రైలుతోపాటు పరుగెడుతూ, వెళ్ళేంతవరకు చూసి, చేతులూపుతూ కనుమరుగయ్యారు. అందర్నీ అలా చూసిన పద్మ మనసులో మళ్ళీ ఒక బాధావీచిక నిట్టూర్పు రూపంలో వెలువడింది. ఇంతమంది ఉన్న రైలులో దాదాపు ప్రతి ఒక్కరికీ, ఎవరో ఒకరు వచ్చారు. కానీ ఒక్క తనకేనేమో ఎవరూ రానిది. అయినా ఎవరున్నారని రావడానికి. తన కడుపులో అబ్బాయి పడీపడకముందే భర్త ఆక్సిడెంట్‌లో పోయాడు.

అప్పుడు తన వయసు కేవలం పందొమ్మిదేళ్ళు. అప్పటి నుండి అందరి వేడి, వాడి చూపుల నుండి తప్పించుకుని, తట్టుకుని, ఉద్యోగం కష్టపడి సాధించుకుని, అబ్బాయిని చచ్చీ, చెడీ పెంచి పెద్దచేసి ఎన్నో ఆశలు పెట్టుకుంది. చివరకు పెళ్ళికాగానే విదేశానికి భార్యతో సహా ఎగిరిపోయాడు. ఉద్యోగ రీత్యా ఊళ్ళు మారటంతో, ఆటుపోట్లకు తట్టుకున్న తన జీవితం అందరినీ అనుమానించడం వల్ల, సగం తన దురదృష్టానికి తనలో పేరుకుపోయిన నిరాసక్తి, ముభావం వల్ల ఎవరితోను అంత దగ్గరి సంబంధాలు లేవు. అలా అనటంకన్నా తానే ఏర్పరచుకోలేదు అంటే సబబేమో. అత్తగారికి, తల్లిగారికి ఇష్టంలేని ప్రేమ పెళ్ళి కావటంతో ఎటువైపునుండీ ఎవరూ లేకుండా పోయారు. సానుభూతి లేదు సరికదా, 'ఎదిరించి చేసుకుందిగా..మంచిపనయ్యింది' అనే కసి కూడా ఉంది. నిజంగా ఈ సమాజంలో ఇలా ఏకాకిగా బ్రతకటమెంత దుర్భరమో కదా! సంతోషమొచ్చినా హర్షించేవారు లేరు. దుఃఖం వచ్చినా పంచుకునేవారు, ఓదార్చేవారు లేరు. జ్వరమొచ్చినా, బాధ కలిగినా,

**శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన**

తిన్నా, తినకున్నా, పడుకున్నా, పడుకోకున్నా, కోప్పడేవారు, ఆత్మీయంగా చిరుకోపంతో అభిమానాన్ని వ్యక్తపరిచేవారు, తను ముఖ్యమంటూ ఆవేదన వ్యక్తపరిచేవారు....ఇలా ఎవరూ లేని జీవితం నిస్సారంగా గడుస్తుంది. అంతగా అయితే తనకు ముప్పైఏడు దాటింది. ఈ వయసులోనే ఎంతో నిస్తేజం, నిర్లిప్తత, జీవితంపై నిరాసక్తి. ఇప్పుడంతా ఇలా వీడ్కోలు పలుకుతుంటే గుండెల్లో ఎక్కడో కలుక్కుమంటుంది. అప్రయత్నంగా కళ్ళలోకి నీళ్ళొచ్చాయి. సర్దుకుని కూర్చుంటూ తనకిష్టమైన యండమూరి రచనను చేతుల్లోకి తీసుకుంది. తీసుకుందేగాని మనసు లగ్నం కావటం లేదు. అలా బయటకు చూస్తూ కూర్చుంది.

''ఎక్స్‌క్యూజ్‌మీ..కొంచెం ఆ పుస్తకం ఇస్తారా...అదీ మీరు చదవక మీకభ్యంతరం లేకపోతేనే..'' అన్న కంఠం విని ఉలిక్కిపడి చూసింది.

తన సీట్‌కి ఎదురుగా కిటికీ ప్రక్కన కూర్చుని ఉన్నాడతను. సుమారు నలభై సంవత్సరాలు ఉంటాడేమో. దృఢంగా ఉన్న దేహం, మగసిరి ప్రతిబింబించే మీసాలు, ఒత్తైన క్రాపు, విశాలమైన నుదురు, చురుకైన కళ్ళతో ఎప్పటి నుండి గమనిస్తున్నాడో...అడిగిన మాటల్లో సంస్కారం ఉట్టి పడుతున్నా, ఒకరి పుస్తకాలు అడిగే వాళ్ళు, కావాలని మాటలు కలిపేవాళ్ళంటే తనకిష్టం ఉండదు కనుక ముఖం చిట్లిస్తూ పుస్తకం అతనికిచ్చింది. ఆ ఇవ్వటంలో అతన్ని చూడకుండా, అతను తీసుకున్నాడనుకుని తానొదిలేయటం, అతను ఇంకా తీసుకోకపోవటంతో పుస్తకం ఇద్దరి మధ్య క్రిందపడింది. వెంటనే కంగారుపడి 'అయ్యో..' అంటూ ఇద్దరూ ఒకేసారి వంగటంతో తలలు గుద్దుకున్నాయి. 'సారీ' అని ఒకేసారి అంటూ ఇద్దరూ ఒకేసారి లేచారు. మళ్ళీ ఇద్దరు పుస్తకం తీయడానికి, ఒకేసారి వంగబోతుంటే, ముందు జాగ్రత్తగా ఊర్కుంది పద్మ. అంత కంగారుపడ్డ బాధంతా, 'చదువుల తల్లి సరస్వతి అవతారంగా భావించే పుస్తకం కాళ్ళ దగ్గర పడిందనే'. ఆయన తీసాక సుతారంగా చేయితో తాకి కళ్ళకద్దుకుంది. ప్రయాణం ఎంతలేదన్నా మరో పన్నెండు గంటలు. తెల్లవారే వరకు ఒకరి సాయం మరొకరికెంతైనా అవసరం. బాత్రూంకి వెళ్ళి రావడానికైనా, సామాను చూస్తూండమని పక్కవారిని సాయమడగక తప్పదు. కూపేలో ఇంకా వేరే వాళ్ళున్నారుగాని, వాళ్ళు తెలుగువాళ్ళలా లేరు. ఒకే కుటుంబం వాళ్ళు. చిన్నా చితకా వాళ్ళంతా గుజరాతీ భాషేమో..మాట్లాడుతూ ఉన్నారు. వాళ్ళగోల వాళ్ళదే. తొమ్మిదయిపోతోంది. గుజరాతీ కుటుంబం వాళ్ళంతా తీసుకొచ్చుకున్న టిఫిన్లు తింటున్నారు. తాను తెచ్చుకుంది గాని, తినబుద్ధి కావటం లేదు. అతను టిఫిన్ తీస్తూ, ''మీరు తెచ్చుకోలేదా'' అన్నారు.

మాట్లాడ్డం ఇష్టంలేనట్లు తలూపిందంతే.

''మరి...తినరేం...తొమ్మిదిన్నరవుతోంది. వాళ్ళు తినగానే లైట్లు ఆఫ్ చేయమంటారు. పై బెర్తులు వేయమంటారు. కూర్చోవటానికి ఫ్రీగా ఉండదు''

అదీ నిజమే..కనీసం రేపటి కోసమైనా, తాను బలం కోసం తినక తప్పదనుకుంది పద్మ. కానీ నీళ్ళయిపోయాయి. బాటిల్ ఉందిగాని, రైలు ఆగినప్పుడు వెళ్ళి ఎవరైనా పట్టుకురావాలి. నీళ్ళ పాకెట్లు అమ్మే కుర్రాళ్ళు కూడా ఎవరూ రావట్లేదు.

ఆమె బాటిల్‌ను చూసి ఆలోచనలో పడటంతో, అతను ''నీళ్ళయితే నా దగ్గరున్నాయండి'' అని మళ్ళీ నాలిక్కరుచుకుని, 'ఎంగిలి' అనుకుంటుందేమో అనుకున్నాడేమో ''వచ్చే స్టేజీలో నేను తెస్తానిలా ఇవ్వండంటూ'' చొరవగా తీసుకున్నాడు. తర్వాత స్టేజీలో వీరి కూపే, మంచి నీటికి చాలా దూరంలో ఆగింది.

అతను క్షణంలో దిగి పరిగెత్తాడు. ఆమె కను చూపుమేరలో లేకుండా వెళ్ళాడు. రైలు ఎక్కువ సేపు ఆగలేదక్కడ చిన్న స్టేషనేమో. త్వరగా కదులుతోంది. ఆమెలో టెన్షన్ మొదలయ్యింది. గుండె శరవేగంగా కొట్టుకుంటోంది. ఆందోళనగా తలుపు దగ్గరకొచ్చి చూస్తూ నిలబడింది. ఎక్కడా అతని జాడలేదు. చూస్తూండగానే రైలు వేగం పుంజుకుంది. ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

## నేనేం ఫీల్ కాను

అందచందాలు ఆరేయడంలో ఛార్మికి అంతగా మొహమాటాలు లేవనే సంగతి ఆమె సినిమాలు చూసిన వాళ్లకి బాగానే తెలుసు. ఈ విషయంపై ఛార్మి వ్యాఖ్యానిస్తూ- 'అసలు అందమంటూ వున్నప్పుడు అలా కనిపించడంలో తప్పేంటి? నన్ను సెక్సీ స్టార్ అని ఎవరైనా అంటే నేనేం ఫీల్ కాను, పైగా గర్వపడతాను' అని ఎలాంటి ఇబ్బంది లేకుండా సెలవిచ్చింది. అలాగే తనకి పెళ్లి గురించిన ఆలోచన ఇప్పట్లో లేనేలేదని సినిమా స్టార్‌గా ఎంతకాలం రాణించగలిగితే అంతకాలమూ ఇలాగే కొనసాగాలనుకుంటున్నట్టు చెబుతోంది ఛార్మి.



ఆందోళనగా ఎవరికీ చెప్పలేక టపటప కళ్ళు వర్షిస్తున్నాయి.

''ఏమిటీ...ఇంకా రాలేదనుకుంటున్నారా'' అన్న అతని కంఠానికి గబుక్కున వెనక్కి తిరిగింది. ఆ తిరగటం, రైలు బ్రేక్ వేయటంతో పట్టు సడలింది. అమాంతం, వెంటనే నడుం చుట్టూ చెయ్యేసి లోనికి లాగాడతను. ఒక్క క్షణం, భయంతో..ఏం జరిగిందో తెలియక..ఆ ఊపుకు అతని ఛాతీని తాకుతూ కళ్ళు మూసుకుంది.

## గడసుపిల్ల శ్రియ

**రజనీకాంత్ 'శివాజీ'లో నాయికగా నటిస్తోన్న శ్రియ ఆ సినిమా పూర్తయే వరకూ మరే ఇతర సినిమాలోనూ హీరోయిన్‌గా నటించకూడదనే నియమం వున్నందున ఇప్పుడామె హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలు తగ్గిపోయాయి అంటున్నారు సినీజనాలు. అయితే అడపాదడపా దొరికే కొంత గ్యాప్‌లో మాత్రం ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకుంటోంది శ్రియ. ఇటీవలే 'బాస్'లో గెస్ట్ పాత్రలో కనిపించిన శ్రియ- ప్రభాస్ నటిస్తున్న 'మున్నా'లో ఐటమ్ నంబర్ చేస్తోంది. ఇలాగే 'శివాజీ' పూర్తయే వరకూ రెండు మూడు రోజుల్లో పూర్తయ్యే ఐటమ్ నంబర్లూ, గెస్ట్ పాత్రల్లో నటిస్తుందిట శ్రియ. ఇదీ మంచి గిట్టుబాటుగానే వుంటుంది కదా!**



తేరుకున్న మరుక్షణం సిగ్గుతో విడివడింది.

ఆమె చెంపలపై కన్నీటి చారికలు స్పష్టంగా కనిపించాయి. 'నీ కోసమే కన్నీరు నింపుటకు..నేనున్నానని నిండుగ పలికే తోడొకరుండిన అదే భాగ్యమూ..' పాట గుర్తొచ్చిందతనికి. ''రైలు కదలడంతో ఎదురుగా ఉన్న బోగీలోకి ఎక్కేసాను. అక్కడ్నుంచి ఇలా వచ్చాను. కంగారుపడ్డారా..'' అంటూ సీటు వైపు నడిచి, కూర్చున్నాక బాటిల్ ఇచ్చాడు.

ఆ కాస్తంత సమయంలోనే ఎంతో దగ్గరయినట్లనిపించింది ఆమెకు.

''ఎక్కడివరకు..'' అడిగాడతను.

చెప్పింది.

''అరె...నేనూ అక్కడికే..ఎవరింటికి..'' అతని ప్రశ్న.

పద్మ మౌనమే సమాధానమయ్యింది. ఏమి చెబుతుంది. వెటరన్ అథ్లెటిక్ మీట్‌కి వెళుతున్నానంటుందా? ఈ వయసులో పరుగెత్తడానికి, ఆడుకోవడానికి పోటీలకు వెళుతున్నానంటుందా..పెళ్ళయిన కొడుకు దూరంగా ఉండటంతో తానొక్కర్తి మరీ ఒంటరిదైపోయింది. అప్పుడు తన కొలీగ్ విమల ద్వారా వాకింగ్‌కి వెళ్ళినప్పుడు తెలిసింది వెటరన్ అథ్లెటిక్ మీట్ గురించి. 'నీ నడకలో చురుకుదనముంది. ఆరోగ్యానికి ఆరోగ్యం, ఉల్లాసానికి ఉల్లాసం..' అంటూ తనను తమ జిల్లా వెటరన్ సెక్రటరీకి పరిచయం చేసింది. రేపు అథ్లెటిక్ మీట్ ఉండగా అందరు నిన్ననే బయల్దేరారు. తనకు ఆఫీస్‌లో కొన్ని ముఖ్యమైన పనులుండటంతో, నిన్న వాళ్ళతో కలిసి వెళ్ళలేదు. ఈరోజు ఒక్కర్తే బయల్దేరాల్సి వచ్చింది. రాకుండా ఉందామంటే విమల మళ్ళీ ఫోన్ చేసి 'ఫలానా చోట బస ఏర్పాటు చేసారు, తప్పకరావాలి..ఎట్టి పరిస్థితుల్లో మిస్ కావొద్దంటూ' మరీ మరీ చెప్పడంతో తప్పనిసరిగా, విమలకు కోపం వస్తుందని బయల్దేరింది. కానీ ఇప్పటి పరిస్థితికి, 'అసలే కొత్త, అందులో తోడెవరూ లేరు. ఎందుకొస్తున్నానా..' అనుకుంది పద్మ.

తెల్లవారి రైలు దిగగానే ''వస్తానండి. మీ సహాయానికి కృతజ్ఞతలు'' అంటూ చెబుతుంటే, అతను ''నా పేరు శ్రీనివాస్..ఇంతకీ మీ పేరు చెప్పారు కాదు'' అన్నాడు కుతూహలంగా.


''పద్మ..పద్మావతి..ఉంటానండి..థాంక్యూ'' గబగబ చెప్పేసి, ఆటో దగ్గరకు నడిచింది. అతనివైపు చూడొద్దంటూరాయిలా ఆకర్షిస్తున్న మనసును బలవంతాన విడదీసుకుంటూ, అతని చూపుల్ని తట్టుకోలేనట్లు తల వంచుకుంటూ.

విమల వాళ్ళు బసచేసిన చోటు అట్టే శ్రమలేకుండా త్వరగానే దొరికింది. వెళ్ళగానే స్నానాదికాలు, టిఫిన్ ముగించుకుని స్టేడియంకి వెళ్ళింది. అన్ని జిల్లాల నుండి వచ్చిన అన్ని రకాల వయస్సుల వారితో స్టేడియం కళకళలాడుతోంది. అందరూ డ్రస్సులు, ట్రాక్‌సూట్స్ వేసుకోవటంతో క్రీడాకారుల వయసును అంచనా వేయటం కష్టంగానే ఉంది. నిన్న ఎందుకొస్తున్నానా అని బాధపడిన పద్మ, పొరపాటున రాకపోతే ఎంత మిస్సయిపోదుననుకుంటూ ఆనందపడింది. వెటరన్ అథ్లెటిక్ మీట్‌లో ఆడవారయితే 35 సంవత్సరాల నుండి, మగవారయితే 40 సంవత్సరాల నుండి ప్రతి ఐదు సంవత్సరాల వారిని ఒక గ్రూపుగా చేస్తి, నెంబర్స్ ఇస్తారు. అంటే 40 సంవత్సరాలవారి నెంబర్ 40 అనే సంఖ్యతో మొదలవుతుంది. అలాగే 60 సంవత్సరాల వారి ఛెస్ట్‌నెంబర్ 6005 ఇలా 60 అనే సంఖ్యతో మొదలవుతుంది. ఇలా నంబర్‌ను బట్టి తప్పితే, వారు అంత వయసు ఉంటారంటే నమ్మలేకపోతాం, కారణం 50, 60, 70 సంవత్సరాల వారు కూడా ట్రాక్‌సూట్‌లో ఉండటమే. అంతా ఆ రెండు రోజులు ఆట, పాటలతో కష్టాలన్నీ మరిచి చిన్నపిల్లలైపోతారు. 60, 70, 80 సంవత్సరాల వారు కూడా ఆ వయసులో పరుగెత్తుతూ, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లు వేస్తుంటే వారిని చూసి యువత నేర్చుకోవలసిందెంతైనా ఉందనిపిస్తుంది. అదో ప్రపంచం.

తన గ్రూప్‌లో తన ఈవెంట్ 400 మీటర్లు పరుగెత్తడంలో తనే ఫస్ట్ వచ్చినా చివర గీత దాటాక తట్టిపడింది పద్మ. లేవబోతుంటే ఎవరో చేయందించారు. పట్టుకుని లేచింది. అదే చేతినలా గట్టిగా పట్టుకుంటూ, 'కంగ్రాట్స్' అంటూ గ్రీటింగ్స్ చెబుతున్నారు ఆసరా ఇచ్చిన వారు. చూసి ఆశ్చర్యపోయింది పద్మ. అతను మరెవరో కాదు ప్రొద్దున్న రైలులో కలిసిన వ్యక్తే. ఆ పట్టులో ఆప్యాయత ఉంది. ఆ ఆసరా ఆమెలో అంతులేని ధైర్యాన్నిచ్చింది. ఆమె కళ్ళలో, మళ్ళీ కలుసుకున్నందుకు ఆమెకు తెలియకుండానే ఆనందం, సిగ్గు, మెరుపు కలగలిసి ప్రతిఫలించాయి. అవి అతని దృష్టిని దాటిపోలేదు. ఏదో మాట్లాడబోతుండగా విమల వాళ్ళు, తమ జిల్లా వాళ్ళు, ఇతర జిల్లాల క్రీడాకారులంతా ఒకరి తర్వాత ఒకరు చేయి కలిపి షేక్‌హేండిస్తూ

# నాల్గుగంటల హైడ్రామా

**కు**రుక్షేత్రాలో 53 అడుగుల గోతిలో పడి 48 గంటలపాటు దేశాన్నంతటినీ టెన్షన్‌లో పెట్టిన నాల్గేళ్ళ ప్రిన్స్ కథ మరుగున పడకముందే కలకత్తాలో థాకుర్ పుర్కర్‌లో ఏడు నెలల ప్రిన్సెస్ కథొకటి ఇటీవల జరిగింది. ఆ పిల్ల పేరు పాయల్. ఆదివారం 8.10.2006 ఉదయం 9గంటల వేళ బెడ్రూములో ఆ పిల్ల ఆడుకుంటూంటే తల్లి పుతుల్ వంటింట్లో పనిలో వుంది. అనుకోకుండా ఆ తల్లి కొన్ని సీవెండి గిన్నెల్ని బెడ్‌మీద పెట్టిందిట. పాయల్ వాటితో ఆడుకుంటూండగా ప్రమాదవశాత్తూ ఓ గిన్నెలో ఆ పిల్ల తల దూరిపోయింది.



పిల్ల శరీరం క్రింద భాగం..ఆపైన బోర్లించిన ట్లున్న గిన్నె..లోపల్నించి ఆ పిల్ల ఏడుపు. తల్లి పరిగెత్తివెళ్ళి చూస్తే ఇదీ పరిస్థితి. ఠారెత్తిపోయి ఇంటికి దగ్గర్లో వున్న లోకల్ క్లబ్బుకి పరిగెత్తింది ఆమె. అక్కడ ఐదుగురు యువకులు కేరమ్సు ఆడుకుంటున్నారు. సంగతి విని వాళ్ళామె యింటికి పరిగెత్తి వచ్చి గిన్నె తీయటానికి ప్రయత్నించారు. ఎవరివల్లా కాలేదు. ఆ పిల్ల ఏడుపు ఇంకా ఎక్కువైంది.

అంతా కంగారుపడి ఎస్.ఎస్.కె.ఎమ్. హాస్పిటలు ఎమర్జెన్సీకి తీసుకువెళ్ళారు. గిన్నెలో తలవున్న పిల్లని చూసి డాక్టర్లు తెల్లబోయారు. తామేమీ చేయలేమని ఎవరైనా కమ్మరివాడి దగ్గరకి వెళ్ళమన్నారు. మరెవరో ఫైర్ బ్రిగేడ్ వాళ్ళ సహాయం తీసుకోవచ్చుకదా అని సలహా యిచ్చారు.

ఆ పిల్లని హాస్పటలుకి తీసుకువెళ్ళిన యువకులు కాళీఘాట్ ఫైర్ స్టేషనుకి పరిగెత్తారు. సంగతి విని వాళ్ళు మీర్జా గాలిబ్ వీధిలో వున్న ఫైర్ బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సుకి వెళ్ళమని చెప్పారు. అప్పటికే ఆ పిల్ల తల గిన్నెలో యిరుక్కుని రెండున్నర గంటలు గడిచిపోయింది. మంచినీళ్ళు పట్టించేందుకయినా దారి లేదు. హృదయ విదారకంగా ఏడుస్తోంది. ప్రాణాపాయ పరిస్థితి. తల్లి గుండెలు అవిసిపోతున్నాయి. గేస్ కట్టర్స్ తీసుకుని ఫైర్ సర్వీసువాళ్ళు హాస్పటలు చేరేసరికి అదీ పరిస్థితి. ఈలోగా ఒక లోకల్ కమ్మరివాడు కూడా అక్కడికి వచ్చాడు. చటుక్కున గేస్‌కట్టర్‌తో ఆ గిన్నెని కోయటమంత సులువుకాదు. గిన్నె వంచకి ఆ పిల్ల తల ఎంత దూరాన వుందో అంచనా వేసుకుని మరీ కట్ చేయాలి. గేస్ మంట, వేడి ఆ పిల్ల చర్మాన్ని కాల్చకుండా చూసుకుని మరీ పని జరపాలి. ఆ పిల్లని తల్లి కదలకుండా పట్టుకొని వుండగా మొత్తానికి ఆ గిన్నెని గేస్ కట్టర్‌తో ఛేదించి ఆ పిల్ల తలని భద్రంగా బయటకి తీయటానికి వాళ్ళకి గంటన్నర సేపు పట్టింది!

ఇంత క్లిష్టమైన పనిని తమ జీవితంలో తామెప్పుడూ చేపట్టలేదన్నారు ఫైర్‌మెన్. హాస్పటల్లో పేడియాట్రిక్స్‌లో డాక్టర్లు పరీక్షించి ఆ పిల్ల ఏ గాయాలూ లేకుండా శుభ్రంగా ఉందని చెప్పారు. నాల్గుగంటల హైడ్రామా తర్వాత ఆ కథ సుఖాంతమైనందుకు అంతా ఆనందించారు.

**-తటవర్తి రామచంద్రరావు**

(గ్రీటింగ్స్) చెబుతున్నారు. ఆ తర్వాత అతను కూడా తమలాగే, వేరే జిల్లా నుండి వచ్చినట్లు తెలుసుకుంది పద్మ.

వెటరన్ వయసు అంటే, టీనేజీ కాదు పైగా అన్నింటికి కాచివడబోసిన అనుభవం, ఢక్కా-మొక్కీలు తిని రాటుతేలిన పరిపూర్ణత ఉంటుంది కాబట్టి అన్ని జిల్లాలలోని, ఆడ, మగ అందరు అథ్లెట్లు ఆ మూడు రోజులు లింగభేదం, బాధలు మరిచి చిన్నపిల్లలయిపోతారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి. అందరూ భేషజం లేకుండా జోక్స్ వేసుకుంటూ బాగా ఎంజాయ్ చేస్తారా కార్యక్రమాన్ని.

ఆరోజు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో స్నేహితులందరి బలవంతంపై, 'తెలవారదేమో స్వామి...నీ తలపుల మునకలో అలసిన దేవేరి అలమేలు మంగకూ' అంటూ పద్మ పాడితే, అంతా చప్పట్లతో, అభినందనల వెల్లువలో ముంచెత్తారు. మరో ఇద్దరు, ముగ్గురు డాన్స్ చేసాక, 'ఘల్లు..ఘల్లు..గజ్జెల సింగారమా..తందనాన..తాన..' అన్న పాటతో అందరితో చప్పట్లతో తాళాలు వేయించుకుని అందర్నీ ఉర్రూతలూగించాడు శ్రీనివాస్.

అలా ఆ రెండు రోజులు 'అసలు తనేనా ఇలా చిన్నపిల్లలా మారిపోయి గల గలా మాట్లాడుతోంది' అని పద్మ తనంత తానే ఆశ్చర్యపోయేట్లు గడిచిపోయాయి. విమల కూడా ''చూసావా..ఒక్కసారి వస్తేనే..ఎలా స్తబ్దుగా ఉండే దానివి..ఇలా చలాకీగా మారిపోయావో..అందుకే ప్రతీసారి తప్పక రావాలి..'' అంది సంతోషంగా. అందరూ వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోతుంటే ఎందుకో మళ్ళీ తన నిర్వేదమైన ఒంటరి జీవితంలోకి అడుగెడుతున్నట్లనిపించింది ఆమెకు. రైలు ఎక్కుతూ వేరే జిల్లాల క్రీడాకారులందరికీ వీడ్కోలు చెబుతూ, అతని దగ్గరకు రాగానే మాట పెగలక కళ్ళతోనే వీడ్కోలు పలికింది. 'దేర్ ఆర్ వాయస్ అండ్ వర్డ్స్ ఇన్ ఎ సైలెంట్ లుక్' అని ఎక్కడో చదివిన కొటేషన్ గుర్తొచ్చిందామెకు. అవెంతో నిజమనిపించాయి. ఎందుకంటే అతను చూసిన చూపులో అన్ని సందేశాలు కనిపించాయి. క్లుప్తంగా అతని గురించి తెలిసిందేమిటంటే, తనలాగే పెళ్ళయిన తర్వాత తొలికాన్పులోనే అమ్మాయినిచ్చి, భార్య చనిపోయింది. ఎంతో అల్లారు ముద్దుగా పెంచిన బిడ్డ పెళ్ళవగానే విదేశాలకెళ్ళిపోయింది. అక్కడ్నుంచీ అడపాదడపా ఫోన్ ద్వారా పలకరింపులు. ఇద్దరిదీ ఇదమిద్ధంగా ఒకే రకమైన ఒంటరిపోరాటం.

వెళ్ళాక, అతను పదే పదే గుర్తుకురావటంతో, మనసును అదుపులో పెట్టుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది పద్మకు. ఎలాగైనా మళ్ళీ అతనితో మాట్లాడితే, బాగుండుననిపిస్తోందామెకు.

అక్కడ్నుంచి వచ్చిన నాలుగురోజులకి, 'మీకు ఫోన్' అంటూ అటెండర్ చెప్పిన మాటలతో వెళ్ళి ఫోన్ అందుకుంది. ''హలో..'' అంది అటువైపు నుండి శబ్దం ఏమీ రాకపోవటంతో మరోసారి 'హలో..' అంది ఒకింత అసహనంగా.

''హలో..'' అన్నారెవరో..పురుషకంఠం.


''మీరు...'' అంది సంద్గిగ్ధంగా ఆగిపోతూ..

''ఆ..నేను..'' చిలిపితనం తొంగిచూస్తోంది అవతలి వైపు కంఠంలో.

''మీరు..శ్రీనివాస్‌గారు కదూ..''. ఆనందం, ఆశ్చర్యం మిళితమైంది పద్మ కంఠంలో.

''ఆ..స్వామిగారి తలపుల నుండి తెలవారిందా పద్మావతీదేవిగారికి'' కంఠంలో కొంటెతనం.

అప్పుడుగాని అర్థం కాలేదు పద్మకి, ఆరోజు తాను పాడిన 'తెలవారదేమో స్వామి..' అని పాడిన పాట గురించి అడుగుతున్నాడని.



'...' సిగ్గు, సంతోషం మిళితమైన మోము ఎర్రమందారమై మౌనమే సమాధానమయింది ఇవతలివైపు.

''ఏమి మాట్లాడరు..అప్పుడే దేవిగారు శ్రీనివాసుని తలపుల్లోకి వెళ్ళారా ఏమిటి?'' అతనంత అల్లరిగా, మనసు తెలుసుకున్నట్లుగా శ్లేషతో అధికారికంగా మాట్లాడుతుంటే మనస్సు ఎక్కడెక్కడో విహరిస్తోంది. శరీరం దూది పింజలా మారిపోతోంది. తన వయస్సు మరిచి, 'ప్రేమకు వయస్సుతో నిమిత్తం లేదు' అన్నట్లు అప్పుడే యవ్వనంలోకి అడుగెట్టిన పడుచుపిల్ల అంతరంగంలా మారిపోయిందా మనస్సు. అతని మాటల్లో 'ఇది' అని చెప్పలేని దగ్గరితనం, తనపై అధికారం చెలాయించినట్లుగా మాట్లాడే ఆత్మీయత, ఇంకా ఇంకా కావాలనిపించేలా అతని సాన్నిహిత్యాన్ని కోరుతున్నాయి.

''నేనింత మాట్లాడుతుంటే... 'మనసుదోచే రాగాలు' పలికించే గొంతు అలా మూగబోయిందేం?..ఆరోగ్యం బావుందా..ఏమైనా బాధపెట్టానా..?'' ఏకవచనంలోకి తనకి తెలియకుండానే దిగిన ఆ కంఠంలో ఆదుర్దా.మనకు చాలా దగ్గరనుకున్నవారికి, ఆత్మీయులనుకున్నవారికి ఏమయినా అయితే, ఆదుర్దాలో భేషజం లేకుండా మనకు తెలియకుండానే వారి పట్ల మన భావాలు బయటకు వ్యక్తమవుతాయి. దెబ్బ తగిలినప్పుడు 'అమ్మా' అని కేక పెడుతూ అప్రయత్నంగా కొన్ని మాటలంటాము. అవి మనస్సులో నుండి 'ఎవరేమనుకుంటారో' అనే భావనకు దూరంగా వచ్చే మాటలు. ఇప్పుడలా అతనన్న మాటలు, తను అతని మనస్సుకి ఎంత దగ్గరయింది చెప్పకనే చెప్పాయి. అది మరింత హాయి గొలుపుతుంటే, ఆస్వాదిస్తూ నోట మాటరానట్లుండిపోయింది.

''హలో..లైన్లో ఉన్నావా..ఇబ్బంది పెడుతున్నానా...ఫోన్ పెట్టేయమంటావా..'' అవతలి వైపు బాధాపూరిత కంఠంతోగాని, ఆమె తప్పు ఆమెకు తెలిసి రాలేదు. వెంటనే ''హలో..హలో..వద్దు..వద్దు'' అంది కంగారుగా.

''అమ్మదొంగా..ఎంత భయపెట్టావు. ఇదంతా ఇష్టమే..అయితే నువ్వేమీ మాట్లాడకుండా సూదంటురాయిలా చూపులతో సందేశాలు పంపి, మదిని దోచి, తలపుల్లో నిండి మనశ్శాంతి లేకుండా చేసి, ఆనక ఫోన్ చేస్తే ఏమీ మాట్లాడక..అంతా నాతోనే మాట్లాడిస్తావా..ఎంత జాణవురా..'' అంటున్నాడు.

''ఏమో..అది నాకేం తెలుసు. అలా చేసిందంతా మీరేయితే, తప్పు నామీదకు తోస్తారేం'' అంది పద్మ రిటార్టుగా కాస్తంత పుంజుకుంటూ.

''ఆహా..పాటలే కాదు..మాటలూ బాగానే వచ్చునే..దూరంగా ఉండి కవ్వించక, దగ్గరగా రాకూడదూ..ఎవరి తప్పో తేల్చుకునేందుకు''

''అందనంత దూరంలో ఉండి కవ్విస్తూ నన్నంటారేం..'' ఎదురుగా లేరనే ధైర్యమేమో..

''ఇదంతా నిజమే...ఎంత దృష్టం..అందవస్తే అందుకుంటావా..సమాజం. చట్టుబండలూ అంటావా?''

''అందరూ హర్షించి ఆమోదముద్ర తెలిపితే నేనెందుకంటాను''

''మరయితే ఇప్పుడే రెక్కలు కట్టుకు వాలతాను. నిజంగా నేనెంత అదృష్టవంతుడిని''

''నా డైలాగులన్నీ, నాకు కష్టం కలక్కుండా ఇప్పట్నుంచే మీరే చెబితే ఎలా?''

ఇలా అనుకోకుండా నిరాసక్త జీవితంలో వెల్లివిరిసిన ఆశాకిరణంలా ఆత్మీయమైన ఆ పలకరింపే తన జీవన గమ్యమౌతుందనుకోలేదు పద్మ.

తర్వాత అతను వాళ్ళ అమ్మాయికయితే అభ్యంతరం లేదనగానే, తనంత తానుగా అబ్బాయితో మాట్లాడితే, ఎంత ఘోరంగా ఉంటుందోననిపించింది. కానీ తర్వాత మూడోవ్యక్తి ద్వారా తెలియటం కన్నా తనే ఉత్తరం ద్వారా తెలపడం ఉత్తమం అనుకుని 'జీవిత చరమాంకంలోకి ప్రవేశించిన ఈ తరుణంలో ఎవరూ లేని ఒంటరితనం తనను భయపెడుతుందని, అటువంటి సమయంలో అతను పరిచయమైన వైనం, అతని అభిప్రాయంపై కొడుకు స్పందనను కోరుతూ' ఉత్తరం ముగించింది. వెంటనే అబ్బాయి సంతోషంగా, 'నీకు న్యాయం చేయలేకపోతున్నానని బాధ ఇప్పటి వరకు మనసు తొలుస్తూ ఉన్నది' అంటూ తల్లి నిర్ణయాన్ని హర్షిస్తూ, ఆనందిస్తూ రాయగానే హృదయం నాట్యమయూరమే అయింది.

తర్వాత కూతురు, అల్లుడు, కొడుకు, కోడలు ఆత్మీయ బంధువులైన వెటరన్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిరాడంబరంగా పెళ్ళి జరిగిపోయింది. కొత్త హోదా, బొట్టు, పసుపు, పూలు, గాజులు అన్నీ ఆమెలో సంపూర్ణత్వాన్ని, ఆనందాన్ని నింపాయి. రెండు రోజులు అందరూ కలిసి, కొత్త పోయేందుకు లోకల్‌గా ఒక ట్రిప్ పెట్టుకుని ఎంజాయ్ చేసి, ఎవరి గూళ్ళకు వాళ్ళెళ్ళిపోగా చివరకు ఇద్దరే మిగిలారు. ఎప్పుడో గతంలో తెలిసీ తెలియని వయసులో కలలోలా అనుభవించిన సంతోషం మళ్ళీ విజృంభించి ఆనందడోలికల్లో ముంచింది.

అతను చేతులు చాపగానే, ఆత్రంగా అందుకే ఎదురుచూస్తున్నట్లు అతని బాహువుల మధ్య ఒదిగిపోయింది. ఆత్మీయ పెన్నిధి దొరికినట్లు అపురూపంగా చూస్తూ, తల నిమురుతూ, గాలి చొరబడకుండా హత్తుకున్నాడు. అతను పెదవులతో ఒళ్ళంతా ముద్దులతో మీటుతుంటే అతని చేతుల్లో వీణలా పరవశించి రాగాలు పోయింది. తర్వాత జరిగిన యుద్ధంలో-

ఆమె ఆశ చూపింది అతను ఆశపడ్డాడు.
ఆమె కవ్వించింది అతను రగిలించాడు.
ఆమె సిగ్గుపడింది అతను సిగ్గు తెర తీసాడు.
ఆమె వీణ అయ్యింది అతను నాదమయ్యాడు
ఆమె అలసిపోయింది అతను సేదదీర్చాడు.
ఆమె వేణువయ్యింది అతను రాగమయ్యాడు.

సమాజం, కడుపున పుట్టిన పిల్లలు ఏమనుకుంటారో అని వెరసి తామూ అలాగే విడి విడిగా ఉండి ఉంటే, జీవితంలోని ఎంత మధురిమను కోల్పోయేవారో వారిద్దరికి అనుభవపూర్వకంగా తెలిసివచ్చింది.

పెళ్ళి చేసుకుని అనుభవించడానికి వయసుతో నిమిత్తం లేదని బలవంతపెట్టినా, మళ్ళీ పెళ్ళి చేసుకోనని మొండికేసిన పద్మ జీవితంలో, చీకటిని పారద్రోలి ఆనందపు వెలుగులు నింపడానికి, కావాలని శ్రీనివాస్‌ని పద్మ జీవితంలోకి ప్రవేశించేలా విమల చేసిన ప్రయత్నమే ఈ పెళ్ళి అని పద్మకు తెలియకపోవటం కొసమెరుపు.

☆

## భీష్ముడిగా అమితాబ్

**దాదాపు రెండు దశాబ్దాల క్రితం టీవీ సీరియల్ 'మహాభారత్' గొప్ప సంచలనం సృష్టించింది. అందులో భీష్ముడిగా నటించిన ముఖేష్ ఖన్నాని అప్పట్లో అంతా అమితాబ్ బచ్చన్‌లా వున్నాడన్నారు. ముఖేష్ ఖన్నాకి అమితాబ్ అంతటి క్రేజ్ రాకపోయినా ఆ తర్వాత అతను నటించిన 'శక్తిమాన్' సీరియల్ బాగా పాపులర్ అయింది. ఇప్పుడు తాజాగా 'మహాభారత్' సీరియల్ నిర్మాతలే సినిమా తీయాలనుకుంటున్నారు. ఇందులో భీష్ముడిగా అమితాబ్ బచ్చన్ నటించవచ్చని బాలీవుడ్ సినీ వర్గాల సమాచారం. దీనికి అమితాబ్ నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిందిట.**